క్లుప్తంగా

ఉంగుటూరులో 15 నామినేషన్లు


ఉంగుటూరు ఎన్నికల అధికారి ఖాజావల్లి

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటికి 15 నామినేషన్లు దరకాస్తు చేసినట్లు ఆర్వో ఖాజావలి వెల్లడించారు. గురువారం ఒక్కరోజునే నాలుగు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. నేకూరి ఆశీర్వాదం (ఇండిపెండెంటు), పాట్ల ధర్మరాజు (నవరంగ కాంగ్రెస్), పుప్పాల శ్రీనివాసరావు (వైఎస్సార్ సీపీ), పుప్పాల ఆదివల్లి రమణి (వైఎస్సార్ సీపీ) తరపున నామినేషన్లు వేశారని ఆర్వో తెలిపారు. 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల లోపు మాత్రమే నామినేషన్లకు అనుమతి ఉంటుందని, 3 గంటలకు కార్యాలయంలో ఉన్నవారికి అనుమతి ఇస్తామని చెప్పారు. 26న పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. 27, 28 తేదీలు సెలవులు కావడంతో 29న విత్‌డ్రాలు చేసుకోవచ్చునని ఆర్వో ఖాజావలి తెలిపారు. సువిధ యాప్ ద్వారా 276 దరకాస్తులు రాగా 234 దరకాస్తులకు అనుమతులు ఇచ్చామని, 42 తిరస్కరించామని ఆర్వో తెలిపారు. 19 వాహనాలకు అనుమతుల కోసం అర్జీలు అందాయని వాటిలో 13 వాహనాలకు అనుమతిచ్చామని తెలిపారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు


దెందులూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్

దెందులూరు: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం దెందులూరు గ్రామ సచివాలయంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బీ. లావణ్యవేణి అన్నారు. పోలింగ్ నమోదుకు ఓటర్లు వచ్చేటప్పుడు పోలింగ్ స్టేషన్‌లో ఉద్యోగుల స్థానాలు, అవలంభించాల్సిన విధానంపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల పరిశీలకులు మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తారన్నారు.

నేడు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం

పెదపాడు: వట్లూరు, వేంపాడు, కొక్కిరపాడు, కలపర్రులో గురువారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన కార్యాలయం బాధ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 12గంటల వరకు వట్లూరులో, సాయంత్రం 4 నుంచి రాత్రి 10గంటల వరకు వేంపాడు, కొక్కిరపాడు, కలపర్రులో ఎమ్మెల్యే కొఠారు ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

పెరుగ్గూడెంలో ఉపాధి హామీ పనులు

దెందులూరు: పెరుగ్గూడెంలో బుధవారం అంకన్నచెరువు పూడికతీత పనులను ఉపాధి పనులు ప్రారంభించారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు కొలతలు ఇచ్చి పర్యవేక్షించారు. ప్రతిరోజూ కూలీలు ఉదయం వచ్చి ఎండ తీవ్రత తగలకుండా పనులు ముగించుకుని క్షేమంగా ఇంటికి వెళ్లాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సూచించారు.

వాసుబాబు నామినేషన్ ర్యాలీని విజయవంతం చేయాలి


పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు


బువ్వనపల్లిలో నామినేషన్‌కు సమాయత్తం చేస్తున్న సంకు నాగశేషు

నిడమర్రు: ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వాసుబాబు నామినేషన్ దాఖలు చేస్తారని ఈ సందర్భంగా నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు పిలుపునిచ్చారు. బుధవారం బావాయిపాలెం, బువ్వనపల్లిలో నాగశేషు పర్యటించి సీఎం జగన్, ఎమ్మెల్యే వాసుబాబు మద్దతుదారులను సమాయత్తం చేసేందుకు సమావేశాలు నిర్వహించారు. గణపవరం మండలం సరిపల్లి – ఆరేడు శివారు ఐస్ ఫ్యాక్టరీ వద్దకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బువ్వనపల్లి, బావాయిపాలెం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాసుబాబు నామినేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గురువారం ఉంగుటూరులో దాఖలు చేసే నామినేషన్‌కు నిడమర్రు మండలం నుంచి ఏర్పాట్లు పూర్తయినట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఉదయం 8 గంటలకు భారీ ర్యాలీగా సరిపల్లి గ్రామం నుంచి ప్రారంభమవుతుందన్నారు. అక్కడ నుంచి గణపవరం, బువ్వనపల్లి, మందలపర్రు, నిడమర్రు మీదుగా ఉంగుటూరు మండలం సీతారాంపురం చేరుకుంటుందన్నారు. అక్కడ నుంచి ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వరకూ ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లతో ర్యాలీ సాగుతుందన్నారు.

నేడు ఉంగుటూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాసుబాబు నామినేషన్

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గురువారం నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే వాసుబాబు గణపవరం నుంచి నారాయణపురం సెంటరుకు ర్యాలీగా చేరుకుని అక్కడి నుంచి భీమడోలు, ఉంటుటూరు మండలాల శ్రేణులతో కలిసి కాలినడకన ఉంగుటూరు వచ్చి చల్లాలమ్మను దర్శించుకుని అనంతరం ఎన్నికల రిటర్నింగు అధికారి కార్యాలయంలో నామినేషన్ వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీలు జయమంగళ వెంకటరమణ, వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని తెలిపారు

క్రమశిక్షణతో కష్టపడితే ఉన్నత శిఖరాలకు


సివిల్స్ ర్యాంకర్ ప్రత్యూషను సత్కరిస్తున్న ఆర్డీవో ఖాజావలి

ఉంగుటూరు: క్రమశిక్షణ, కష్టించేతత్వం కలిగిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని దీనికి ఉదాహరణగా ప్రత్యూష నిలుస్తారని ఏలూరు ఆర్డీవో ఖాజావలి అన్నారు. గ్రూపు–1 ఆఫీసరుగా డిప్యూటీ కలెక్టరు శిక్షణ పొందుతూ, ఎన్నికల విధుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ జిల్లా అధికారిగా పని చేస్తూ సివిల్స్‌లో 198వ ర్యాంకు సాధించిన ప్రత్యూషను ఆర్డీవో ఖాజావలి బుధవారం శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రూపు–1 పరీక్షల్లో స్టేట్ ఫస్టు ర్యాంకర్ ప్రత్యూష తక్కువ సమయంలోనే సివిల్స్‌లో 198 ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటశివయ్య,(ఉంగుటూరు), వరహాలరావు (భీమడోలు), పోసిబాబు (నిడమర్రు) తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టరు నుంచి సివిల్స్‌కు ఎంపిక

ప్రజలకు సేవ చేయాలనే సంకల్ప బలంతోపాటు తన తల్లితండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే సివిల్స్‌లో ర్యాంకు సాధించినట్లు ప్రత్యూష తెలిపారు. తన తండ్రి రామాంజనేయులు, తల్లి ఉష ఇచ్చిన ప్రోత్సాహం మరులేనిదన్నారు. ఏలూరు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీముకు ఇన్‌చార్జిగా పనిచేస్తున్న 22 ఏళ్ల వయస్సున్న గణేష్ భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష ప్రస్తుతం ఏలూరు జిల్లా డిప్యూటీ కలెక్టరుగా శిక్షణ పొందుతున్నారు. అందులో ఏలూరు ఆర్డీవో ఖాజావలి వద్ద కొంతకాలం ఆమె శిక్షణ పొందారు. భీమవరంలో హైస్కూలు విద్య, ఇంటర్‌మీడియట్ హైదరాబాదులో పూర్తి చేసి, ఢిల్లీలో ఏడీ శ్రీరామ్ కళాశాలలో డిగ్రీ పొలిటికల్ సైన్సు, ఎకనామిక్స్‌తో పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. మెదటి ప్రయత్నంలోనే గ్రూపు 1 పరీక్షలో మెదటి ర్యాంకు, 2020–23లో వెలువడిన నోటిఫికేషన్ ద్వారా సివిల్స్ రాసి 198వ ర్యాంకు సాధించినట్లు ప్రత్యూష తెలిపారు.

పాడి పరిశ్రమాభివృద్ధి లక్ష్యంగా కృషి


భీమడోలులో జిల్లా డీడీ జి.గోవిందరావును సత్కరిస్తున్న ఏడీ రమేష్

భీమడోలు: పాడిపరిశ్రమాభివృద్ధి లక్ష్యంగా పశు సంవర్ధక శాఖ సిబ్బంది తమ వంతు కృషి చేయాలని ఏలూరు పశుసంవర్ధక శాఖ డీడీ జి.గోవిందరావు అన్నారు. భీమడోలు వెటర్నరీ ఏడీ కార్యాలయం వద్ద బుధవారం ఏడీ ఇకుర్తి సాయి రమేష్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు, దెందులూరు మండలాలలోని పశుసంవర్ధక శాఖలో విశేష సేవలందించిన వైద్యులు, సిబ్బందికి ఉగాది పురస్కారాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీడీ జి.గోవిందరావు మాట్లాడుతూ పశువులకు వ్యాక్సినేషన్, పాడి రైతులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించిన భీమడోలు ఏడీ కార్యాలయం సిబ్బంది సేవలను ఆయన ప్రశంసించారు. నూరు శాతం లక్ష్యాలను పూర్తి చేసిన వెటర్నరీ సిబ్బంది, వెటర్నరీ సహాయకులు, గోపాలమిత్రను అభినందించారు. పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వివిధ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు ఉచితంగా అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని పశువులకు ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెంచాలని కోరారు. జిల్లాలో పశువులతో పాటు గొర్రెలు, మేకలు ఇతర జంతువులతో పాటు గొర్రెలు, మేకలు ఇతర జంతువులకు అవసరమైన వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పాడి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలను అందించారు. దూర ప్రాంతాల్లో ఉండే పశువులకు వైద్య సేవలను అందించేందుకు అంబులెన్స్ సౌకర్యం ఉందన్నారు. ఉగాది పురస్కారాలకు ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందజేసారు. డీడీ, జిల్లా అధికారులకు దుశ్శాలువాలను కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి జేసుదాసు, పూళ్ల వైద్యులు డాక్టర్ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం


దెందులూరు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నెరుసు నాగసత్యం

దెందులూరు: దెందులూరులో బుధవారం ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, టీటీడీ బోర్డు మెంబర్, నియోజకవర్గ పరిశీలకులు నెరుసు నాగసత్యం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయానికి వైఎస్సార్ సీపీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, దెందులూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్లూరి నాగరాజు, పార్టీ కార్యదర్శులు గొల్లా వీరాస్వామి, చల్లా మేరీరాజు, కట్టా ఏసుబాబు, మండల రైతు విభాగ డైరెక్టర్ బత్రాజు సత్యనారాయణ, యువజన విభాగం మండల అధ్యక్షుడు గొరిపర్తి శ్రీను, పార్టీ నాయకులు తొత్తడి కృష్ణ, గొరిపర్తి రంగారావు, కట్టా వెంకట సుబ్బారావు, బళ్ల విజయ్‌కుమార్, కార్యకర్తలు ఉన్నారు.

22 గ్రామాలు సమస్యాత్మకం

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో 22 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని నిడమర్రు సీఐ సుభాష్ తెలిపారు. గణపవరం మండలంలో గణపవరం, చిన్నరామచంద్రపురం, అర్ధవరం, పిప్పర, మెయ్యేరు, జల్లికాకినాడు, జల్లికొమ్మర గ్రామాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామని తెలిపారు. నిడమర్రు మండలం నిడమర్రు, పెదనింద్రకొలను, చిన్ననింద్రకొలను, భువనపల్లి, క్రొవ్విడి, ఉంగుటూరు మండలంలో కై కరం, తల్లాపురం, ఉప్పాకపాడు, నారాయణపురం, కాకర్లమూడి, నీలాద్రిపురం, భీమడోలు మండలంలో చెట్టున్నపాడు, అంబరుపేట, పొలసానిపల్లి గ్రామాలను గుర్తించామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యేకమైన దృష్టిలో పోలీసులు బలగాలు ఉంటాయని సీఐ సుభాష్ తెలిపారు.

ఎంపీ కోటగిరిని కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


ఏలూరు ఎంపీ శ్రీధర్ కార్యాలయంలో కలిసిన మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం కలిశారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంపై చర్చించారు. అనంతరం ఇటీవల జంగారెడ్డిగూడెం వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలికే పవన్‌కుమార్ ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని స్థానిక నాయకుల అండతో, సమన్వయంతో పార్టీ అభివృద్ధికి సేవలందించాలని పవన్‌కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతిరామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), సీతంపేట సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, పార్టీ నాయకులు కోనం బ్రహ్మం, సోషల్ మీడియా కోకన్వీనర్ కొప్పిరిశెట్టి రవి ఉన్నారు.

ఎండ వేడమితో రహదారులు నిర్మానుష్యం

ఉంగుటూరు: ఎండ వేడిమి బాగా పెరిగిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మంగళవారం, బుధవారం వేడి తీవ్రత ఎక్కువగా ఉంది. 45 డిగ్రీలు ఎండ వేడిమి ఉన్నట్లు సమాచారం. దాంతో గ్రామాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. రణగొణ ధ్వనులతో ప్రయాణికుల రద్దీతో ఉండే ఉంగుటూరు, నారాయణపురం, కై కరం, చేబ్రోలు వంటి సెంటర్లు నిర్మానుష్యంగా కనిపించాయి. ఉంగుటూరు మండలంలో జాతీయ రహదారిపై మధ్యాహ్నం ప్రయాణికుల రాకపోకలు కనిపించలేదు.

మేడేని విజయవంతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న భజంత్రీ శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): కార్మిక శక్తి, కార్మిక వర్గ ఐక్యత, సత్తాను చాటి చెప్పే విధంగా మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. యూనియన్ ఏలూరు ఆఫీసు బేరర్ల సమావేశం స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర కల్యాణ మండపంలో బుధవారం నగర యూనియన్ అధ్యక్షుడు యలగాడ దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. వై.శివకుమార్, బంగారు దుర్గాప్రసాద్, సీహెచ్ మోసెస్, కాకాని సుబ్బారావు, గోవాడ మల్లేశ్వరరావు, బంగారు మధు, కదర బోయిన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి, అభయాంజనేయ విగ్రహాల ప్రతిష్ఠ



గుండుగొలనులో నూతనంగా ప్రతిష్ఠించిన అభయాంజనేయ స్వామి విగ్రహం, ఆలయంలో పూజలు చేస్తున్న పండితులు సుబ్రహ్మణ్య దీక్షితావధాని


భీమడోలు: జాతీయ రహదారి గుండుగొలను కుమ్మరిపేట వద్ద రెండో రోజుల పాటు కొనసాగిన గణపతి, ఆభయాంజనేయ స్వామి వార్ల నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం వైభవంగా ముగిసాయి. దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో రెండు రోజుల పాటు విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ ప్రదక్షిణ, గణపతి పూజతో ప్రారంభమైన ప్రత్యేక పూజలు, హోమాలు రెండో రోజైన బుధవారం సాగాయి. పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితాధాని ఆధ్వర్యంలో అర్చకులు లంకా శివకుమార్, అజయస్వామి నేతృత్వంలో విగ్రహ దాతలు రెడ్డి శ్రీనివాసరావు, బాలభారతి, పోలా సత్యనారాయణ, లలితా లక్ష్మీ దంపతులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని గణపతి, అభయాంజనేయ స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. స్వామి వారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పేరిచర్ల సునీల్ వర్మ, సతీష్, లంకా అప్పలనాయుడు, పాలిమేర, కత్రి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

విర్డ్‌లో ముగిసిన ఆర్థోపెడిక్ స్పెషల్ క్యాంప్

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రిలో ఈనెల 21న ప్రారంభమైన చారిటబుల్ ఆర్థోపెడిక్ స్పెషల్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. అమెరికాకు చెందిన వైద్యుడు కామినేని శ్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంప్‌లో భుజము, మోచేయి సమస్యలతో బాధపడుతున్న 60 మంది రోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన 23 మందికి శస్త్రచికిత్సలను విజయవంతంగా జరిపారు. అలాగే ప్రమాదవశాత్తు కాళ్లు పోగొట్టుకున్న పలువురు బాధితులకు త్రీడీ ప్రింట్‌తో తయారైన అత్యాధునిక కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్‌ను ఆస్పత్రి ట్రస్టు చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్యాంప్‌లో రోగులకు సేవలందించిన వారిలో ట్రస్టు సభ్యులు ఐవీఆర్ సుధాకరరావు, వి.నారాయణమూర్తి, వైద్యులు భవ్యచంద్ తదితరులున్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

పెదవేగి: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం నడిపల్లి, బాపిరాజుగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంక్షేమాభివృద్ధి కొనసాగేందుకు ఫ్యాను గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కొఠారు ప్రజలను కోరారు.


బాపిరాజుగూడెంలో బుధవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి హారతి ఇస్తున్న వికలాంగురాలు, వైఎస్సార్ సీపీ శ్రేణుల భారీ ర్యాలీ

